# దినవృత్తాంతములు
## రెండవ గ్రంథము
## 2 దినవృత్తాంతములు 1వ అధ్యాయము

1 దావీదు కుమారుడైన సొలొమోను తన రాజ్యమందు స్థిరపరచబడగా అతని దేవుడైన యెహోవా అతనితోకూడ
ఉండి అతనిని బహు ఘనుడైన రాజునుగా చేసెను. 2 యెహోవా సేవకుడైన మోషే అరణ్యమందు చేయించిన
దేవుని సమాజపు గుడారము గిబియోను నందుండెను గనుక 3 సొలొమోను సహస్రాధిపతులకును శతాధిపతులకును
న్యాయాధిపతులకును ఇశ్రాయేలీయుల పితరుల యిండ్లకు పెద్దలైనవారికందరికిని, అనగా ఇశ్రాయేలీయులకందరికిని
ఆజ్ఞ ఇయ్యగా సమాజకులందరును 4 సొలొమోనుతో కూడ కలసి గిబియోనునందుండు బలిపీఠము నొద్దకు
పోయిరి; దావీదు దేవుని మందసమును కిర్యత్యారీమునుండి తెప్పించి యెరూషలేమునందు దానికొరకు గుడారమువేసి
తాను సిద్ధపరచిన స్థలమున నుంచెను. 5 హూరు కుమారుడైన ఊరికి పుట్టిన బెసలేలు చేసిన యిత్తడి బలిపీఠము
అక్కడ యెహోవా నివాసస్థలము ఎదుట ఉండగా సొలొమోనును సమాజపువారును దానియొద్ద విచారణ చేసిరి.
6 సమాజపు గుడారము ముందర యెహోవా సన్నిధినుండి ఇత్తడి బలిపీఠము నొద్దకు సొలొమోను పోయి దానిమీద
వెయ్యి దహనబలులను అర్పించెను. 7 ఆ రాత్రియందు దేవుడు సొలొమోనునకు ప్రత్యక్షమై – నేను నీకు ఏమి
ఇయ్యగోరుదువో దాని అడుగుమని 8 సెలవియ్యగా 8 సొలొమోను దేవునితో ఈలాగు మనవిచేసెను – నీవు నా
తండ్రియైన దావీదు యెడల బహుగా కృపచూపి అతని స్థానమందు నన్ను రాజుగా నియమించి యున్నావు గనుక
9 దేవా యెహోవా, నీవు నా తండ్రియైన దావీదునకు చేసిన వాగ్దానమును స్థిరపరచుము; నేల ధూళియంత
విస్తారమైన జనులమీద నీవు నన్ను రాజుగా నియమించియున్నావు 10 ఈ నీ గొప్ప జనమునకును న్యాయము
తీర్చ శక్తిగలవాడెవడు? నేను ఈ జనుల మధ్యను ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని
నాకు దయచేయుము. 11 అందుకు దేవుడు సొలొమోనుతో ఈలాగు సెలవిచ్చెను – నీవు ఈ ప్రకారము
యోచించుకొని, ఐశ్వర్యమునైనను సొమ్మునైనను ఘనతనైనను నీ శత్రువుల ప్రాణమునైనను దీర్ఘాయువునైనను
అడుగక, నేను నిన్ను వారిమీద రాజుగా నియమించిన నా జనులకు న్యాయము తీర్చుటకు తగిన జ్ఞానమును
తెలివిని అడిగి యున్నావు. 12 కాబట్టి జ్ఞానమును తెలివియు నీకియ్యబడును, నీకన్న ముందుగానున్న రాజులకైనను
నీ తరువాత వచ్చు రాజులకైనను కలుగని ఐశ్వర్యమును సొమ్మును ఘనతను నీకిచ్చెదను అని చెప్పెను. 13
పిమ్మట సొలొమోను గిబియోనులోనుండి సమాజపు గుడారము ఎదుటనున్న బలిపీఠమును విడచి యెరూషలేమునకు
వచ్చి ఇశ్రాయేలీయులను ఏలుచుండెను. 14 సొలొమోను రథములను గుఱ్ఱపు రౌతులను సమకూర్చెను; వెయ్యిన్ని
నాలుగువందలు రథములును పండ్రెండు వేల గుఱ్ఱపు రౌతులును అతనికి ఉండెను; వీరిలో కొందరిని అతడు
రథములుండు పట్టణములలో ఉంచెను, కొందరిని తన రాజసన్నిధిని ఉండుటకు యెరూషలేములో ఉంచెను. 15
రాజు యెరూషలేమునందు వెండి బంగారములను రాళ్లంత విస్తారముగాను, సరళ వృక్షములను షెఫేల

ప్రదేశముననున్న మేడిచెట్లంత విస్తారముగాను సమకూర్చెను. 16 సొలొమోనునకుండు గుఱ్ఱములు
ఐగుప్తులోనుండి తేబడెను, రాజు వర్తకులు ఒక్కొక్క గుంపునకు నియామకమైన ధరనిచ్చి గుంపులు గుంపులుగా
కొని తెప్పించిరి. 17 వారు ఐగుప్తునుండి కొని తెచ్చిన రథమొకటింటికి ఆరువందల తులముల వెండియు
గుఱ్ఱమొకటింటికి నూట ఏబది తులముల వెండియు నిచ్చిరి; హిత్తీయుల రాజులనందరి కొరకును సిరియా
రాజులకొరకును వారు ఆ ధరకే వాటిని తీసికొనిరి.

# 2 Chronicles 1

1And Solomon the son of David was strengthened in his kingdom, and the LORD his God was with him, and magnified him exceedingly.

2Then Solomon spake unto all Israel, to the captains of thousands and of hundreds, and to the judges, and to every governor in all Israel, the chief of the fathers.

3So Solomon, and all the congregation with him, went to the high place that was at Gibeon; for there was the tabernacle of the congregation of God, which Moses the servant of the LORD had made in the wilderness.

4But the ark of God had David brought up from Kirjathjearim to the place which David had prepared for it: for he had pitched a tent for it at Jerusalem.

5Moreover the brasen altar, that Bezaleel the son of Uri, the son of Hur, had made, he put before the tabernacle of the LORD: and Solomon and the congregation sought unto it.

6And Solomon went up thither to the brasen altar before the LORD, which was at the tabernacle of the congregation, and offered a thousand burnt offerings upon it.

7In that night did God appear unto Solomon, and said unto him, Ask what I shall give thee.

8And Solomon said unto God, Thou hast shewed great mercy unto David my father, and hast made me to reign in his stead.

9Now, O LORD God, let thy promise unto David my father be established: for thou hast made me king over a people like the dust of the earth in multitude.

10Give me now wisdom and knowledge, that I may go out and come in before this people: for who can judge this thy people, that is so great?

11And God said to Solomon, Because this was in thine heart, and thou hast not asked riches, wealth, or honour, nor the life of thine enemies, neither yet hast asked long life; but hast asked wisdom and knowledge for thyself, that thou mayest judge my people, over whom I have made thee king:

[12]Wisdom and knowledge is granted unto thee; and I will give thee riches, and wealth, and honour, such as none of the kings have had that have been before thee, neither shall there any after thee have the like.

[13]Then Solomon came from his journey to the high place that was at Gibeon to Jerusalem, from before the tabernacle of the congregation, and reigned over Israel.

[14]And Solomon gathered chariots and horsemen: and he had a thousand and four hundred chariots, and twelve thousand horsemen, which he placed in the chariot cities, and with the king at Jerusalem.

[15]And the king made silver and gold at Jerusalem as plenteous as stones, and cedar trees made he as the sycomore trees that are in the vale for abundance.

[16]And Solomon had horses brought out of Egypt, and linen yarn: the king's merchants received the linen yarn at a price.

[17]And they fetched up, and brought forth out of Egypt a chariot for six hundred shekels of silver, and an horse for an hundred and fifty: and so brought they out horses for all the kings of the Hittites, and for the kings of Syria, by their means.